సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | పేజీలు : 4




## యాచారంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

# తెలంగాణ కేబినెట్ చిన్నాభిన్నం

- మంత్రుల మధ్య తీవ్ర విభేదాలు
- ఖమ్మం, నల్గొండ నేతలపై రాజనర్సింహ ఫైర్
- రాజనర్సింహ శాఖలో భట్టి, కోమటిరెడ్డి చొరబడుతున్నారా?
- వారిద్దరికి రేవంత్ ఎందుకు ప్రాధాన్యమిస్తున్నారు?
- హెలికాప్టర్ ఎక్కేదెవరు? కొనేదెవరు?
- రాజనర్సింహ అసహనం దేనికోసం?



తెలంగాణ-సాయి సూర్య:తెలంగాణ కేబినెట్‌లో ఏం జరుగుతోంది? మంత్రుల మధ్య విభేదాలు ఎందుకు రచ్చకెక్కుతున్నాయి. నల్గొండ, ఖమ్మం జిల్లా మంత్రులే ఎందుకంత ప్రాధాన్యమనే భావన అందరిలో మొదలైందా? సీనియర్ లీడర్, తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నల్గొండ జిల్లా మంత్రులపై ఎందుకు అసహనం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రివర్గంలో రెండు జిల్లాలకే అత్యధిక ప్రాతినిధ్యం దక్కింది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ జిల్లాల నుంచి మంత్రులుగా ఉన్న నేతలే రాష్ట్ర ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్నారు. ముఖ్యమంత్రి తర్వాత స్థానంలో ఆ జిల్లాల నేతలకే అధికప్రాధాన్యమున్నట్లు అందరికీ అర్థమవుతోంది. ఇదే చర్చ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో, ప్రజల్లో సాగుతోంది. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు, నల్గొండ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో ఉన్నారు. వీరిలో అందరూ రాజకీయంగా సీనియర్ లీడర్లు. భట్టి విక్రమార్క, పొంగులేటి, తుమ్మల, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న చెందిన దామోదర రాజనర్సింహ చాలా పరిణితి కలిగిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. వైఎస్ హయాంలో రాజనర్సింహ ఓ వెలుగు వెలిగారు.

వివరాలు 2లో

## గర్భిణీ స్త్రీలు సరియైన పోషక ఆహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుబాయి



చింతపల్లి, చింతపల్లి సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17గర్భిణీ స్త్రీలు సరియైన పోషక పదార్థాలను తీసుకొని పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందజేసే పౌష్టిక ఆహారాన్ని తప్పక పొందాలని చింతపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుబాయి పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ పక్ష కార్యక్రమంలో భాగంగా ఆమె హాజరై గర్భిణీ స్త్రీలతో చర్చించారు. ఈ సందర్భంగా ఏఎన్ సీ చెకప్ ఏ డబ్ల్యూ సి లో నిర్ధారణ ఆయన 45 రోజుల లోపు అంగన్వాడి కేంద్రాలలో

వివరాలు 2లో

# కొత్తగా భూమి హక్కుల రికార్డు కోసమే భూభారతి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

### షాద్ నగర్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి ( ఏప్రిల్ 17): ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వెల్లడించారు. గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని, రిజిస్టేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే జరుగుతుందని వెల్లడింపెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ జరుగుతుందని వెల్లడించారు. పాసుపుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని వివరించారు, భూధాన్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు చేయనున్నట్లు తెలిపారు.ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, అసైన్డ్ భూములకు ఇతరులు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం.. ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఇతర అధికారాలను కీలక అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, అధికారులు పాల్గొన్నారు. కేశంపేట మండలంలోభూభారతి కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం

వివరాలు 2లో

# తెలంగాణ కేబినెట్ చిన్నాభిన్నం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మెదక్ జిల్లానే కాదు, రాష్ట్రంలో కొంతమేర ప్రభావితం చేయగల సమర్థత ఉన్న నాయకుడు రాజనర్సింహ. అయినా కూడా, రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అతనుపరిధిలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నారు. అయితే ఈ మధ్య ఆయన ఈ ఖమ్మం, నల్గొండ జిల్లా మంత్రులపై రాజనర్సింహ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తాను ఒక్కసారి కూడా హెలికాప్టర్ ఎక్కలేదని అన్నారు. హెలికాప్టర్ ఎక్కాలన్నా, వాటిని కొనాలన్న రెండు జిల్లాల మంత్రులకే సాధ్యమని బహిరంగ విమర్శలు చేశారు. కొందరు మంత్రులతే హెలికాప్టర్ లేకపోతే కాలు బయటపెట్టడంలేదని దామోదర ఎద్దేవా చేశారు. ఆ మంత్రుల కోసం వారు సెక్రటేరియట్‌పై హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజనర్సింహ చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేబినెట్‌లో ముఖ్యుడిగా ఉన్న మంత్రి నుంచి తోటి మంత్రులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేశాయి. మంత్రి రాజనర్సింహ చేసిన వ్యాఖ్యలు నిజమే కదా అనే భావన విమర్శకుల నుంచి ఎదురవుతున్నాయి. ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా ఉన్నారు. భట్టిని రాష్ట్రంలో నెంబర్ 2గా భావిస్తున్నారు. రేవంత్ తర్వాత కొన్ని కీలక శాఖల బాధ్యతలు కూడా భట్టి నిర్వర్తిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గర ఇరిగేషన్, సివిల్ సప్లయిస్, రోడ్లు, భవనాల శాఖలు ఉన్నాయి. అయితే ముఖ్య శాఖలు చేతిలో ఉంచుకున్న భట్టి, కోమటిరెడ్డి తమతమ జిల్లాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. మరి ఆయన అసహనం వ్యక్తం చేయాల్సినంత ఇబ్బందికర పరిస్థితులు పార్టీలో ఎదురవుతున్నాయా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రాజనర్సింహ నిర్వర్తిస్తున్న శాఖలోనూ భట్టి, కోమటిరెడ్డి వేలుపెడుతున్నారా? అనే ప్రశ్న సహజంగానే ఎదురవుతోంది. అందువల్లే దామోదర ఈ వ్యాఖ్యలు చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే రాష్ట్ర కేబినెట్ మంత్రుల మధ్య పొసగడం లేదని చెప్పకనే చెప్పొచ్చు. కాగా మరోవైపు కాంగ్రెస్ పార్టీలో నేతలకు ప్రజాస్వామ్యం ఎక్కువే. ఇది ప్రభుత్వంలో కూడా కొనసాగితే మనస్పర్థలతో కేబినెట్ చిన్నాభిన్నం కావొచ్చని విశ్లేషకుల అంచనా. దామోదర రాజనర్సింహ వ్యాఖ్యల దుమారం ఎంత దూరం వెళ్తుందో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే.

## కొత్తగా భూమి హక్కుల
# రికార్డు కోసమే భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు.ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో విరాసత్ లు మరియు భూ వారసత్వ మార్పు లకు కానీ ఎలాంటి సమస్యలు లేకుండా సమస్యను పరిష్కరించినా రెవెన్యూ అధికారులు నేడు ధరణి తో అనేక సమస్యలకు ఆజ్యం పోసి రైతు ను కష్టాలకు గురిచేసిన కుటుంబ పాలన కు స్వస్తి పలకడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి తీసుక వచ్చిన భూ భారతి చట్టం రైతులకు వరంగా మారుతుంది అన్ని తెలియజేశారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీఓ ఎస్ ఆర్ సరిత, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎమ్మార్వో అజమ్ అలీ, ఆర్ ఐ నివేదిత,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి ,కృష్ణ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కరుణాకర్,భాస్కర్ గౌడ్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప,యువజన సంఘం అధ్యక్షుడు రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు బిస కరుణాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, సురేశ్ రెడ్డి,యండి.అమేర్, ఇబ్రహీం,గోపాల్, హరిశ్వర్ రెడ్డి,రాములు, రాఘవేందర్ రావు,ప్రకాశ్ గౌడ్,మల్లేష్, పవన్ కుమార్ రెడ్డి, బాలాజీ, నాగేష్,అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు సరియైన పోషక
# ఆహారం తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మీ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 1000 రోజుల ప్రాముఖ్యత గూర్చి గర్భిణీలకు క్షుణంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్, ఏడబ్ల్యుడి పద్మ, ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాపిరెడ్డి గూడలో పోషఖ్ పఖ్వడ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



షాద్ నగర్, సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 17) కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో పోషఖ్ పఖ్వడ గ్రాడ్యు యేషన్ డే కార్యక్రమం, గురువారం అందరిని ఆకట్టుకునే విధంగా నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమాన్ని , ఐ సి డి సి సూపర్వైజర్ దివ్య సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులకు పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జేమ్స్ హాస్పిటల్ డాక్టర్లు ఇందులో పోషఖ్ పఖ్వడ భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవలసిన పౌష్టికాహారంపై వివరిం చారు. గ్రామ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఏఎన్ఎం సంతోష ఆశ, ఏ డబ్ల్యు టి లు స్వప్న భారతి లక్ష్మి సుమతి ఆశా వర్కర్ తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో మాధగోని జంగయ్య గౌడ్



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రిటైర్ పోలీస్ కానిస్టేబుల్ తురవెల్లి ఫామ్ హౌస్ నూతన గృహప్రవేశంలో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులతో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. మైనార్టీ నాయకుడు అనీష్ పాషా. 10వ తరగతి బ్యాచ్ స్నేతులు.కొల్లోజు శేఖర్ చారి భూషణ చారి, గుడ్డి మల్ల రాజు ముదిరాజ్ అందోజు చంద్రశేఖర్ చారి,వేణు గోపాల స్వామి భజన మండలి పెద్దలు మాడు గుల కృష్ణ గౌడ్ ,భజన మండలి సభ్యుడు సిద్దగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లె రాములు గౌడ్, మైనార్టీ నాయ కుడు యండి.రాజాక్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల విధ్వంసానికి వందేళ్ల పరిష్కారం..! భూ భారతి....!!

## ● ఎమ్మెల్యే బాలు నాయక్..



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భూమితో పెన వేసుకున్నటువంటి ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు తీసుకువచ్చినదే ధరణి అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు ప్రసంగించారు. గత పాలకులు ధరణి పోర్టల్ సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రైతుల రైతుల జీవితాలతో చెలగాటమాడాలని, భూ సమస్యతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పి అన్న రైతులు ఆగం చేశారన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ఆ ధరణిని తీసివేసి ఆస్థానములో భూభారతి చట్టం 2025 కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ భూభారతి ని ఈనెల 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేశారన్నారు. తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదా తరహాలో



భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు అద్దుల వంటి సమగ్రమైన వివరాలతో" భూధార్ " తీసుకొస్తామని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా తొలి విడత భూభారతిని నాలుగు మండలాల్లో చేపడతామని ప్రజా పోరాటం నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే విధంగా భూభారతి చట్టం అమలవుతుందన్నారు. ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు ఈ భూ భారతి పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే



రెవెన్యూ సిబ్బంది మాత్రమే ఆ పని చేయగలరని దేవుని శాఖ పైన కొందరు సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనదన్నారు. ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి ఈ భూభారతి చట్టం తీసుకోవడం జరిగింది అన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువలో ఉంచేందుకు 10954 గ్రామ పాలన అధికారులను త్వరలో ప్రభుత్వం నియమించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జెసి శ్రీనివాస్, ఎస్పి మౌనిక, మాజీ ఎమ్మెల్యే వి. యాదగిరిరావు, ఆర్డీవో రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు, తాసిల్దార్ రామకాంత్ శర్మ, డిప్యూటీ తహసిల్దార్ ఎండి హర్మద్, ఎంపీడీవో సుజాత, అగ్రికల్చర్ ఏడి శ్రీలక్ష్మి, ఏవో శ్రవణ కుమారి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాస భాస్కర్, రైతులు, పలు శాఖల అధికారులు, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందా?

## -ప్లాన్ చేస్తుంది ఎవరు?

తెలంగాణ-సాయిసూర్య:తెలంగాణలో మరో సారి ప్రభుత్వం కూల్చివేత అంశం తెరపైకి వచ్చింది. గతంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఈ అంశంపై తీవ్ర విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగాయి. మెజార్టీ ఉన్నప్పటికీ నేతలందరు బయటికి వచ్చి రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చేస్తారని బీఆర్ఎస్ నేతలు బహిరంగంగానే చెప్పుకొచ్చారు. ఆ తర్వాత కౌంటర్ ఎటాక్ తో కాస్త సద్దుమణిగింది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలో మరోసారి అగ్గిరాజుకుంది. కాంగ్రెస్ సొంతంగా ప్రభుత్వానికి అవసరమైన మెజార్టీ సభ్యులను గెలుచుకొని అధికారం చేపట్టింది. ఆ తర్వాత ప్రభుత్వం కూలిపోతుంది. భారీ మెజార్టీలో లేదు. ఉన్న ఎమ్మెల్యేలు చేజారిపోతారని కొందరు జోస్యం చెప్పారు. కానీ అవన్నీ ఉత్తి మాటలుగానే మిగిలిపోయాయి. ఇన్నాళ్లకు బీఆర్ఎస్ మరోసారి ఈ ప్రచారానికి ఊపందించింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొందరు పారిశ్రామికవేత్తలు, బిల్డర్లు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు డబ్బులిచ్చి పడగొడతామని అంటున్నారని కొత్త ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై అటు కాంగ్రెస్ నుంచి కూడా అంతే వేడిగా కౌంటర్లు వస్తున్నాయి. ఐతే ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు, నేతలు, ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను, భూ భారతి అంశాలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసిందంటున్నారు.ఇదిలా బీఆర్ఎస్-బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని కూల్చుతాయని వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మరునాడే బీఆర్ఎస్ నేతలు ఈ వ్యాఖ్యలు చేయడంపై అనేక విధాలుగా చర్చలకు కారణమైంది. ప్రధాని మోదీ హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. గ్యారంటీలు నెరవేర్చలేకపోతోందన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ చర్యలపై



కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందా?

చేసినప్పటికీ...మరునాడే బీఆర్ఎస్-బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేస్తాయని పుకార్లు షికారు చేయడం ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే మొన్నటి వరకు బీజేపీ అనేక రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని అమలు చేసింది...కాబట్టి ఇక్కడ కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని విశ్లేషకులు అంటున్నారు. ఐతే ఈ అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదన్నారు. కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదన్నారు. ఇలా నేతలు ఈ అంశాన్ని ఖండిస్తున్నప్పటికీ..తీవ్ర చర్చ కొనసాగుతోంది.

# ఘనంగా బాగాయత్ నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రముఖ న్యాయవాది భాగాయత్ నాగేశ్వర్ రావు 78వ జన్మదిన వేడుకలు పలు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో పలు సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఎన్నో దానధర్మాలు ఉచిత వైద్య సేవలు వారి సతీమణి కీ శ్రే సౌభాగ్యవతి బాగాయత్ కళ్యాణి గారి పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు నాగేశ్వర్ రావు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని లయన్ కె వి రమేష్ రాజు తెలిపారు.

# మెట్లను ఎఫ్‌ఏలుగా తీసుకోవాలి

పెరుమండ్ల అంజయ్య డిమాండ్

పెండింగులో ఉన్న జీతాలు ఇవ్వాలి

ఏడు గ్రామాల కార్యదర్శులకు వినతి పత్రం అందజేత

మండల కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత





యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 17):. ఉపాధి హామీ చట్టంలో సుమారు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఎఫ్ఏ లుగా వెంటనే తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం అనంతరం. మాల్, మంతన్ గౌరెల్లి, తమ్మలోని కూడా, చింతపట్ల, తక్కల్లపల్లి, గడ్డ మల్లయ గూడ, కీస్ లీ తండ, తక్కల్లపల్లి తండా గ్రామపం చాయతీలో సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు, అలాగే యాచారం ఎంపీటీవో నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ. గ్రామ పంచాయతీల ద్వారా నెలకు ఇచ్చే సుమారు 5 వేలు పని ప్రదేశానికి తిరగడానికి పెట్రోల్ బిల్లు, ఫోన్ బిల్లు సరిపోడం లేదని ఎంపీడీవోకు విన్నవించారు, ఎండనక, వాననక తిండి తిప్పలు లేకుండా కూలీలతో మమేకమై వారికి పని కల్పిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఉద్దేశంతో సీనియర్ మెట్లు కడుపు మార్చుకుంటున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే ఎఫ్ఎలుగా తీసుకొని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కే జంగయ్య, ఇందిరమ్మ, శ్రీరాములు, చందు నాయక్, సత్తయ్య, ఏ వెంకటయ్య, రంగయ్య, సురేందర్, నిర్మల, కుమార్, ఈ వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 17):. యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాచ్య భాష అధ్యక్షతనతో బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సన్నాక ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 16 మాసాలలో ఆరు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మా రైతులను బెదిరించి సర్వే చేయించడం, ఫినిషింగ్ చేయడం వారు తప్పు పట్టారు, ఫార్మా రైతులకు పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రైవేట్ వాహనాలు, కార్డులు పంపిస్తున్నట్టు తెలిపారు, ఎండాకాలంలో మంచినీళ్లు, మజ్జిగ, ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు ,మధ్యాహ్నం భోజనం సభకు వచ్చిన ప్రజలందరికీ సౌకర్యం ఉంటుందని తెలిపారు, రజోత్సవ సన్నాహక్క సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి యాదయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నోళ్ల యాదయ్య, కారింగ్ యాదయ్య, మాజీ సర్పంచులు జగదీష్ నాయక్, మహమ్మద్ హాబీబ్ ద్దున్, నేనావత్ శంకర్ నాయక్, కాసాని రవి గౌడ్, కాజ్, కల్లూరి శివ, సింగారం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ భీమ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణితో రైతులు సర్వనాశనం అయ్యారు

## విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఏప్రిల్ 17):ధరణి పోర్టల్ తో గ్రామీణ వ్యవస్థ రైతులు సర్వనాశనం అయ్యారు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కేశంపేట్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏ ర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... గత ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన చట్టం వలన గ్రామీణ స్థాయిలో రైతులంతా అయోమయానికి గురయ్యారని అన్నారు. భూ యజమానులు, కుటుంబ హత్యలు ఆత్మహ త్యలకు పాల్పడ్డారని మాడిపడ్డారు. ధరణి చట్టం తీసుకొచ్చి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య ఎన్నో సమస్యలు సృష్టించి వారి జీవితాల తో చేలగటం , ఆడారని మండిప డ్డారు. ధరణి పోర్టల్ లో ఏ చిన్న పొరపాటు జరిగిన సరిదిద్దె ందుకు అవకాశం లేకపోవడంతో గత ప్రభుత్వం హాయంలో భూ పట్టాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటిని సరిదిద్దేందుకు భూభారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకొచ్చా రన్నారు. అలాగే కేశంపేట మండలంలో 800 నుంచి 1000 ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకు నే వారికి ఇసుక ఫ్రీగా ఇస్తామన్నారు. కేశంపేట లో 77, 78,784, ఈ సర్వే నెంబర్లలో మొత్తం 44 ఎకరాలు ఉన్నది ఈ ల్యాండ్ కొంతమంది

నాయకులు ఎండోమెంట్ ల్యాండ్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఎండోమెంట్ ల్యాండ్ కాదు నేను రికార్డులు పరిశీలించానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, హరీశ్వర్ రెడ్డి, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రేణుక, అనసూయమ్మ, అరుణ, రమేష్, కోడూరు రాములు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్- ఏమెల్యే కృషి

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 17రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన తర్వాత ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంతో 80% సమస్యలు తహసిల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని ,తక్కిన 20% ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి ద్వారా కోర్టు కేసుల సమస్యల పరిష్కారానికి కూడా అవకాశం ఉందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అన్నారు. భూభారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులందరూ చట్టం గురించి తెలుసుకోవాలని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ధరణి వల్ల అనేక సమస్యలు ఉండేవని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని పేద రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంలో భాగంగా సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నదని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి ధాన్యం కొంటున్నదని, ఆ ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, ఎవరు చేయనివిధంగా కులగనన చేపట్టడం జరిగిందని, అలాగే ఎస్సీ వర్గీకరణను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకాలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఈ చట్టం ద్వారా వికేంద్రీకరణ కల్పించడం జరిగిందని, ధరణిలో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతిలో కేవలం 6 షెడ్యూళ్లు మాత్రమే ఉన్నాయని, భూ భారతిలో సమీకృత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. నాలుగు నెలలుగా అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, భూములకు సంబంధించి నక్ష, సర్వేనెంబర్, ఇతర వివరాలన్నీ శాస్త్రీయమైన పద్ధతిలో భూ భారతిలో పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లకు సంబంధించి 30 రోజుల్లో కాకుంటే ఆటోమేటిక్ గా 31వ రోజు మ్యుటేషన్ అవుతుందని, అలాగే భూ భారతి చట్టంలో రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసుకునే అవకాశం ఉందని, ఇదొక చారిత్రాత్మక అడుగు అని అన్నారు. అలాగే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు సైతం పరిష్కారానికి భూ భారతిలో అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సహాయం కోరిన వారికి ఉచితంగా న్యాయవాదిని కూడా అందిస్తుందని తెలిపారు. ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతి పొరటల్ లో ఆరు షెడ్యూల్స్ ఉన్నాయని, భూ భారతిపై అవగాహన కోసం ఈ నెలాఖరు వరకు అన్ని మండల కేంద్రాలలో అవగాహన సదస్సు లు నిర్వహించడం







జరుగుతుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ భారతిలో రైతు సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్ కు వెళ్లే అవకాశం కూడా ఉందని అన్నారు.

అంతకుముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తదితరులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ హుస్సేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్లగొండ

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 17) అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల నిర్వహణ కార్యక్రమం. మల్లాపూర్, గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిధులు జ్యోతి విచ్చేసి, ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోషణ పక్షం భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవలసిన పౌష్టికాహారంపై వివరించిన డాక్టర్ సరిత. అలాగే పిల్లల ఆకలి పరీక్షను నిర్వహించి ఆరోగ్య పరంగా సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవతి, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాణి, గీత, ప్రైమరి స్కూల్ హెడ్ మాస్టర్ ఉషారాణి, పద్మజ, అంగన్వాడి టీచర్లు సూజాత, ప్రేమలత, సువర్ణ, నారాయణమ్మ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా వర్కర్ నవనిత్ర తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు గర్భిణీలు బాలింతలు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి సాయం అందేలా కృషి చేస్తా మీ కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



పి ఏ పల్లి మండలం సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 17 పి. ఏ.పల్లి మండలం అజ్మాపూర్ గ్రామపంచాయితీ కి చెందిన మస్క నర్సింహ పది రోజుల క్రితం మరణించడం జరిగింది తెలుసుకొని దుఃఖముతో ఉన్న తల్లి కొడుకును పరమషి%శీ%చి ఒక్క ఫోన్ కాల్ ద్వారా స్పందించి అ కుటుంబానికి 50కేజీ ల బియ్యం అందజేశారు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి